# 104. అల్ హుమజహ్
# (నిందలు వేసేవాడు) సూరా

## పరిచయం

ఈ సూరా మక్కా కాలానికి చెందినది. ఇందులో మొత్తం 9 ఆయతులు ఉన్నాయి. ఈ సూరా ముఖ్యంగా అపనిందలు వేయడాన్ని, సంపద పట్ల విపరీతమైన వ్యామోహాన్ని చర్చించింది. మొదటి ఆయతులో వచ్చిన 'హుమజహ్' (నిందలు వేసేవాడు) అన్న పదాన్నే ఈ సూరాకు పేరుగా పెట్టడం జరిగింది. అపనిందలు ప్రచారం చేయడం, ఇతరుల గురించి చెడుగా మాట్లాడడం వంటి రుగ్మతలను ఇందులో తీవ్రంగా ఖండించడం జరిగింది. అలాగే సంపదను ప్రోగుచేయడంలో మునిగిపోయి, దానధర్మాలకు ఖర్చుచేయని వారిని తీవ్రంగా హెచ్చరించింది. ఈ రెండు రకాల ప్రజలు నరకాగ్ని శిక్ష పొందుతారని తెలిపింది.

## 104. అల్ హుమజా సూరా

سُوْرَةُ الْهُمَزَةِ

అవతరణ :మక్కా　ఆయతులు :9

అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

1 (ఇతరుల) తప్పులెన్నుతూ, పరోక్ష నిందకు పాల్పడే ప్రతి ఒక్కడికీ మూడు తుంది.[1]

وَيْلٌ لِّكُلِّ هُمَزَةٍ لُّمَزَةٍ ﴿١﴾

2 వాడు ధనాన్ని పోగుచేసి, పదే పదే లెక్కపెడుతూ ఉంటాడు.[2]

الَّذِيْ جَمَعَ مَالًا وَّعَدَّدَهٗ ﴿٢﴾

3 తన ధనం ఎల్లకాలం తన వెంటే ఉంటుందని వాడనుకుంటున్నాడు.[3]

يَحْسَبُ اَنَّ مَالَهٗٓ اَخْلَدَهٗ ﴿٣﴾

4 ఎన్నటికీ అలా జరగదు.[4] వాడు తుత్తు నియలు చేసివేసే దాంట్లో విసిరివేయబడ తాడు.[5]

كَلَّا لَيُنْۢبَذَنَّ فِي الْحُطَمَةِ ﴿٤﴾

1. **'హుమజహ్' ( هُمَزَةٍ ), 'లుమజహ్' ( لُّمَزَةٍ )** పదాలను కొంతమంది ఒకే అర్థంలో తీసుకున్నారు. మరికొంతమంది రెండు వేర్వేరు అర్థాలలో తీసుకున్నారు. 'హుమజహ్' అంటే అదేపనిగా ఇతరులలోని లోపాలను ఎంచటం అనీ, లుమజా అంటే ఒకరి వీపు వెనుక నిందించటమనీ అన్నారు. కళ్లతో, చేతులతో సైగలు చేస్తూ హేళన చేయటం 'హుమజా' క్రిందికి వస్తుందని, నోటితో నిందించటం 'లుమజహ్'గా పరిగణించబడుతుందని ఇంకా కొందరు వ్యాఖ్యానించారు.
2. డబ్బును లెక్కపెట్టి ఉంచటం, ధనాన్ని సర్దిపెట్టడం స్వతహాగా తప్పుకాదు. కాని డబ్బును దైవమార్గంలో ఖర్చుపెట్టకుండా, జకాత్ సదకా వంటి దానధర్మాలు చేయకుండా కడుపులు కొట్టి, మూటలు కట్టి దాచటం, పదే పదే దాన్ని సర్దిపెడుతూ మురిసి పోతూ ఉండటమే ఖండించదగినది. మనిషికి ధనవ్యామోహం ఎక్కువై పోయినప్పుడే ఇలా చేస్తాడు.
3. **'అఖ్లద'** అనే పదానికి సరైన తర్జుమా 'తనను ఎల్లకాలం సజీవంగా ఉంచేది' అని. అంటే ఈ ధనం వల్ల తన ఆయుషు పెరుగుతుందని, తానెన్నటికీ చావనని వాడనుకుంటున్నాడా?
4. వాడి అంచనా సరైనది కాదు.
5. ఇలాంటి పిసినిగొట్టు ఎవరయినాసరే **'హుతమహ్'** ( الْحُطَمَةِ ) లో పారేయబడతాడు.

**5** ఆ తుత్తునియలు చేసివేసే దాన్ని గురించి ఏమనుకున్నావు?[6]

وَمَآ أَدۡرَىٰكَ مَا ٱلۡحُطَمَةُ ۝٥

**6** అది అల్లాహ్ రాజేసినటువంటి అగ్ని.

نَارُ ٱللَّهِ ٱلۡمُوقَدَةُ ۝٦

**7** అది హృదయాల వరకూ చొచ్చుకు పోయేటటువంటిది.[7]

ٱلَّتِي تَطَّلِعُ عَلَى ٱلۡأَفۡـِٔدَةِ ۝٧

**8** ఆ అగ్ని వారిపై అన్ని వైపుల నుండీ మూసివేయబడుతుంది.[8]

إِنَّهَا عَلَيۡهِم مُّؤۡصَدَةٞ ۝٨

**9** వారు పొడవాటి స్తంభాల (అగ్నికీలల) మధ్య (చిక్కుకుని ఉంటారు).

فِي عَمَدٖ مُّمَدَّدَةِۭ ۝٩

---

'హుతమా' అనేది నరకానికి గల అనేక పేర్లలో ఒక పేరు. అది నుజ్జు నుజ్జు చేసి వేసేది.

6. దాని భయంకర స్థితిని వర్ణించటానికి ఈ విధంగా ప్రశ్నించటం జరిగింది. అది ఎంత తీవ్రంగా దహించే అగ్ని అంటే అది మీ బుద్ధీజ్ఞానాలకు అందనిది. అది మీ ఆలోచనలకు అందనిది.

7. దాని ఉష్ణోగ్రత (సెగ) హృదయాంతరాళాల దాకా చొచ్చుకుపోతుంది. ఆ మాటకొస్తే ప్రపంచంలోని అగ్ని సయితం తక్కువేమీ కాదు. అది కూడా ప్రతి వస్తువునూ దహించి వేస్తుంది. కాని ప్రపంచంలోని అగ్ని మానవ హృదయంలోకి చొచ్చుకోకముందే మనిషి చచ్చిపోతాడు. అయితే నరకాగ్ని అలా కాదు. అది గుండెల దాకా చేరినప్పటికీ అక్కడ మనిషికి చావు రాదు. చావుకోసం మనిషి కోరుకుంటాడు. కాని చావు రాదు.

8. అంటే – నరకమార్గాలు, ద్వారాలు అన్నీ మూసివేయబడతాయి. తత్కారణంగా నరక వాసులు బయటికి పారిపోలేరు. పైగా వారిని ఇనుప మేకులతో బంధించటం జరుగుతుంది. అవి మామూలు మేకులు కావు – స్తంభాల్లా ఉంటాయి. కొంతమంది ఇనుప గొలుసులనీ, గుదిబండలనీ అభిప్రాయపడ్డారు.